



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్

శుక్రవారం 22 ఆగస్టు 2025 పేజీలు 06




# విద్యారంగ అభివృద్ధితో పాటు

## నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు



2 లో

◆ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి ◆ మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలి ◆ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి ◆ తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి ◆ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

### విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు

# ఆరోగ్యం పై దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

2 లో



### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని

# పర్యవేక్షించిన ఎంపీడీఓ

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.** మండలంలోని అందుగులపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పనితీరును ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ గురువారం పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్యం పనులను, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, ఇండ్ల నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణాల దశలను బట్టి ప్రభుత్వం బిల్లులు మంజూరు చేసి, నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో చేస్తుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని, మేస్త్రీలు కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీలో పారిశుధ్యం పనులను పర్యవేక్షించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.



### శాంతియుతంగా గణేశ్ ఉత్సవాలు

# జరుపుకోవాలి

## - గణేష్ మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి- కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, ఆగస్టు 21,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పండుగ సందర్భంగా ఉత్సవాలను శాంతియుతంగా, భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించేందుకు గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవ శాంతియుత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ,ఎస్పీ అఖిల్ మహాజన్ అధ్యక్షతన హిందూ సమాజ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు శాంతియుతంగా, సామరస్యంతో ఉత్సవాలను నిర్వహించాలనీ, అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సమన్వయం తో పనిచేసి ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్–ఉన్–నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని చేపట్టాల్సిన చర్యలు,అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి హిందూ సమాజ సమితి ఉత్సవ కమిటీ గణేష్ మండలి ప్రతినిధులు,శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా , ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు,శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం, ( మిగితా..3లో )

### మాదకద్రవ్యాల రవాణా అరికట్టేందుకు

# విస్తృతస్థాయి తనిఖీలు

## - మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దాం- విద్యాలయాలకు 200 మీటర్ల పరిధిలో ఎలాంటి పాన్ టేలాలు ఉండకూడదు - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మాదక ద్రవ్యాల రవాణా అరికట్టేందుకు జిల్లాలో విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ఎస్.పి. కాంతిలాల్ సుభాష్,కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ అదనపు




ఎస్.పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి మాదకద్రవ్యాల నివారణపై నషాముక్తిభారత్ అభియాన్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ( మిగితా..2లో )

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

## - పిఓ కుష్బూ గుప్తా

**జన్నారం, ఆగస్ట్ 21, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండల కేంద్రంలో గల గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను గురువారం ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల గదులతో పాటు వంటశాలను, స్టాక్ రూమ్ లను సందర్శించారు. వంటశాలలో కూరగాయలతో పాటు భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల హెచ్ఎం గదిలోకి వెళ్లి ఉపాధ్యాయుల హాజరు పట్టికతో పాటు విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. స్టాక్ రూమ్ పరిశీలిస్తుండగా పిఓ వివరాలు అడుగుతున్న సమయంలో సరిగా సమాధానం వార్డెన్ రాథోడ్ గణేష్ చెప్పకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని పాఠశాల ఆవరణలో వారం రోజుల్లో విద్యుత్ సరఫరా పూర్తి చేయించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కుష్బూ గుప్త హెచ్చరించారు. పిఓ కుష్బూ గుప్తా పాఠశాలను సందర్శిస్తున్న సమయంలో మంచిర్యాల డి టి డబ్ల్యూ ఓ జనార్ధన్ అప్పుడే రావడంతో విజిట్ కు వచ్చారా అని పిఓ కుష్బూ గుప్తా అడిగారు.



### రైతులకు ఎరువులు, విత్తనాలు

# అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

3 లో



సూర్య www.suryaa.com



# విద్యారంగ అభివృద్ధితో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు

**- సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి - మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలి - విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి - తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం బాబా నగర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి,విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గడ్ పూర్ గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించి మందుల నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వైద్యులు, సిబ్బంది వృద్ధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకునేలా వారికి అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. చిన్న గోపాలపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యాబోధన తో పాటు విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ర్యాలీ గ్రామంలోని ఎస్.సి.కాలనీలో జ్వరం బారిన పడిన 10 మంది నివాసం ప్రాంతాలను హౌసింగ్ పి.డి. బన్సీలాల్‌తో కలిసి పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,నీటిని కాచి చల్లార్చి వడపోసి త్రాగే విధంగా ప్రజలకు వివరించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఆరోగ్యం పై దృష్టి సారించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ ప్రతినిధి,ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్ :

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలు, వంటశాల, భోజన నాణ్యత, విద్యా బోధన విధానం, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో గుణాత్మక విద్యను బోధించాలని, ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. వచ్చే నెల నాటికి విద్యార్థులలో విద్య అభ్యసన సామర్థ్యాల పురోగతి లేకుంటే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులు వినియోగించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాల, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేస్తాం .. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి

**బేల, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. మండలంలోని మనియర్ పూర్, గూడ గ్రామంలో వరదలతో నీట మునిగిన పంటలను పరిశీలించి ఎంతమేరకు నష్టం వాటిల్లిందో రైతులను అడిగి



తెలుసుకున్నరు.ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి విపత్తు వల్ల మండలంలో వేల ఎకరాల్లో పత్తి, సొయా, కంది పంటలు చాలా వరకు దెబ్బతిన్నయని,త్వరలో వ్యవసాయ అధికారులతో సర్వే చేపట్టి నివేదిక అందిన వెంటనే రైతులకు నష్టపరిహారం అందచేస్తామని రైతులకు భరోసా నిచ్చారు. ఆయన వెంట మండల మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, కాంగ్రెస్ పార్టీ యూత్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సామా రూపేష్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఘన్ శ్యామ్, నాయకులు సంతోష్, సాగర్, అవినాష్, సూర్యభాన్, కరీం తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల రవాణా అరికట్టేందుకు విస్తృతస్థాయి తనిఖీలు

**- మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దాం- విద్యాలయాలకు 200 మీటర్ల పరిధిలో ఎలాంటి పాన్ టేలాలు ఉండకూడదు- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీమ్ ఆసిఫాబాద్ ను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలు, గుట్టలు, అటవీ ప్రాంతాలలో గంజాయి సాగు చేస్తున్నారని, నివారించేందుకు అధికారులు



తనిఖీలు నిర్వహించి సంబంధిత భూ యజమానులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వము నుండి వస్తున్న రాయితీలను రద్దు చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట చేనులలోకి వెళ్లి తనిఖీలు నిర్వహించి గంజాయి సాగుకు పాల్పడుతున్నట్లయితే పోలీస్, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఆటో, లారీ డ్రైవర్ల పై నిఘా ఉంచాలని, గంజాయి రవాణా జరగకుండా విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. విద్యాలయాలకు 200 మీటర్ల పరిధిలో ఎలాంటి పాన్ టేలాలు ఉండకూడదని, పొగాకు పదార్థాలు విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, సరిహద్దు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు. కళాశాలల పరిసరాలలో ప్రత్యేక నిఘా ఉంచాలని, మెడికల్ షాపులలో మత్తు పదార్థాలను విక్రయించకుండా తనిఖీలు నిర్వహించాలని, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో గంజాయి రవాణా జరుగకుండా ఆర్ టి సి, రైల్వే పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు, ప్రజలకు గంజాయి సేవించడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, ఆర్థిక నష్టాలపై కళాజాత బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి మాదకద్రవ్యాల రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మాదక ద్రవ్యాలకు బానిస అయినవారికి చికిత్స కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి నెల చివరి బుధవారం రోజున జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో సమావేశం ఉంటుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరగకుండా అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మధ్య నిషేధశాఖ అధికారి జ్యోతి కిరణ్, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా రవాణా అధికారి రామ్ చందర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 55వ వార్షిక రక్షణను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి - జీఎం శ్రీనివాస్

**శ్రీరాంపూర్ ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఆగస్టు 30వ తేదీన నిర్వహించబోవు 55వ వార్షిక రక్షణ బహుమతుల ప్రధనోత్సవ కార్యక్రమానికి సంబంధించి సమీక్ష సమావేశం ఏరియా అధికారులతో జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ గురువారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ఈ వేడుకలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్క విభాగం అధిపతులు వారికి కేటాయించిన పనులను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసి వేడుకలను దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.వేడుకలలో సింగరేణి స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనపడాలని దానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్. సత్యనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ ఈ. బీభత్స, ఏరియా ఇంజనీర్ పివి సాంబశివరావు, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఏవీ రెడ్డి, చిప్ప వెంకటేశ్వర్లు, ఏజెంట్లు కుర్మ రాజేందర్, జి. రవి కుమార్, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, డీజీఎం ఐఈడి పి. రాజన్న, డీజీఎం సివిల్ కె. ఆనంద్ కుమార్, డీజిఎం వర్క్ షాప్ రవీందర్, డీజీఎం ఫారెస్ట్ హరి నారాయణ, ఇన్చార్జి డీజీఎం పర్సనల్ ఎ రాజేశ్వర్, ఇన్చార్జి క్వాలిటీ కే. వెంకటేశ్వర్ రెడ్డి, డివై సిఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, సర్వే అధికారి ఎబి నర్సింగరావు, సెక్యూరిటీ అధికారి ఎస్. జక్కా రెడ్డి, వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ కమురుద్దీన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పి. కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



## పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి ...ఏఈవో శ్యాం సుందర్ రెడ్డి



**బోథ్,ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బోథ్ మండలంలో బాబేర శివరాం లోని నీట మునిగిన పంట పొలాలను గురువారం వ్యవసాయ విస్తరణ అధికారి శ్యామ్ సుందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో నీరు నిల్వ ఉండడం వలన వేర్లకు గాలి, సూర్యరశ్మి అందక కిరణజన్య సంయోగ క్రియ జరగక మొక్కలు ఎర్రబడి చనిపోయే అవకాశం కలదని అన్నారు. పత్తి, మొక్కజొన్న పంటలలో అధికంగా నిల్వ ఉన్న నీరు బయటకు పోయేలా చిన్న చిన్న కాల్వలను ఏర్పరుచుకోవాలని తెలిపారు. నీరు నిల్వ ఉంటే పత్తి, కంది, మొక్కజొన్న పంటలకు తెగుళ్లు ఆశించి పంటలను నాశనం చేస్తాయని అన్నారు. సస్యరక్షణ విషయంలో రైతులకు ఏ చిన్న సందేహం ఉన్న తమను సంప్రదించాలని ఆయన కోరారు.

## బాలసదనం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మండల కేంద్రంలో చేపట్టిన బాలసదనం, భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనం భవన నిర్మాణ



పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య, అంచనా నిధులతో బాలసదనం భవనం నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. సంబంధిత అధికారులు నిర్మాణ పనులపై ప్రత్యేక పర్యవేక్షణ జరిపి, పనులను త్వరగా పూర్తి చేసే విధంగా, చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని - అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్,ఆగస్టు21,సూర్య మేజర్ న్యూస్ :**

రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు.గురువారం నిర్మల్ రూరల్ మండలం చిట్యాలలోని అభయ కృషి ఎరువులు, విత్తనాల దుకాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎరువుల కొరత లేదని, యూరియా, డీఏపీ సహా అవసరమైన ఎరువులు సరిపడా స్టాక్‌లో ఉన్నాయని వెల్లడించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మాత్రమే ఎరువులను వినియోగించాలని సూచించారు. ప్రతి షాపులో ఎరువుల రేటు చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.



### చెన్నూర్ ఎస్ బి ఐ బ్యాంక్‌లో

## సిబ్బంది చేతివాటం

### - లక్కీ భాస్కర్ సినిమా తరహాలో భారి మోసం, ఆడిట్ తో వెలుగులోకి వచ్చిన మోసం

**చెన్నూర్,ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్**

స్థానిక పట్టణంలోని పాత బస్ స్టాండ్ లో వున్న ఎస్ బి ఐ బ్యాంక్‌లో భారి అవకతవకలు జరిగినట్లు ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు వెల్లడించారు. బ్యాంకులోని బంగారం, డిపాజిట్‌లు, నగదులో లోపాలను గుర్తించిన ఆడిట్ అధికారులు బ్యాంకు ఉన్నతాధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు, విచారణ సందర్భాగా సుమారు 3 నుండి 4 కోట్ల రూపాయల అవకతవకలు జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. బ్యాంకును పరిశీలించిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఘా మాట్లాడుతూ బ్యాంకు సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు బ్యాంకును పరిశీలించడం జరిగిందని బ్యాంకులో పని చేసే సిబ్బంది ఒకరు మిస్సింగ్ ఉన్నారని, బ్యాంకులో కొంత బంగారం, నగదులో తేడాలు వున్నట్లు గుర్తించమని,బ్యాంకులో సీసీ కెమేరాలు రికార్డులు పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆడిట్ సిబ్బంది పూర్తి నివేదిక ఇచ్చిన తర్వాత మొత్తం ఎంత మేర అవకతవకలు జరిగాయో వెల్లడిస్తామన్నారు.




# శాంతియుతంగా గణేశ ఉత్సవాలు జరుపుకోవాలి

### - గణేష్ మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి - కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్

**మొదటి పేజీ తరువాయి...**



విద్యుత్ తీగలు, కేబుల్స్ సవరణ వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో గత 50 సంవత్సరాల నుండి శాంతియుత వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నాయి అని భద్రతాపరమైన చర్యలకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాల వివరాలను తెలియజేయాలని, టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మండపాలు ప్రతిష్టించాలని సూచించారు. మండపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని,మండపాల వద్ద భక్తి పాటలు,భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు.అదేవిధంగా మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్ల ను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం,అంబులెన్స్,తాగునీరు,బారికేడ్స్,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, టాయిలెట్స్, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు సందర్భంగా మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.మండపాల్లో సానిటేషన్ జరగాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని, మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని తెలిపారు.గణేష్ మండపాల వద్ద సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ ల పై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.గణేష్ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అందరి సమన్వయంతో విజయవంతం చేయాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, డీఎస్పీ జీవన్ రెడ్డి, సబ్ కలెక్టర్ యువరాజ్, , ట్రైనీ కలెక్టర్ సలోని,ఆర్డీవో స్రవంతి, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు ,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్ :**

పండుగలను ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్. పి. కాంతిలాల్ సుభాష్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్.పి. చిత్తరంజన్,ఆసిఫాబాద్ రాజస్థాన్ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి గణపతి నవరాత్రులు,మిలాద్ ఉన్‌నబి వేడుకల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గణేష్ ఉత్సవాల నిర్వాహకులు,మస్జిద్ కమిటీ ప్రతినిధులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పండుగలను ప్రజలందరూ కలిసి సామరస్యంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.గణేష్ మండపాల వద్ద ట్రాఫిక్ జాం కాకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ సౌకర్యం, మండపాల వద్ద పారిశుధ్యం పనులు చేపట్టాలని, నిమజ్జనం రోజు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారులపై గుంతలు పూడ్చాలని, కాగజ్ నగర్, ఆసిఫాబాద్ మండల కేంద్రాలలో నిమజ్జనం జరిగే ప్రాంతాలలో మునిసిపల్, గ్రామపంచాయతీ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ఎస్.పి.మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు,మిలాద్‌ఉన్‌నబీ పండుగలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిమజ్జనం రోజున గణేష్ శోభయాత్రలను నిర్వాహకులు వరుస క్రమంలో ఉండేలా పోలీస్ అధికారులకు సహకరించాలని,భారీ శబ్దాలు రాకుండా గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలందరూ మతసామరస్యంతోపండుగలను నిర్వహించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డి ఎస్ పి రామానుజం, ఎక్సైజ్ పర్యవేక్షకులు జ్యోతి కిరణ్, విద్యుత్ ఎస్. ఈ. శేషరావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, తహసిల్దార్లు రియాజ్ అలీ, మధుకర్, సి. ఐ.లు, ఎస్. ఐ.లు, సంబంధిత అధికారులు, శాంతి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



### నిర్మల్ పట్టణంలో గణేష్ విగ్రహ ప్రతిష్టాపన, నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా

# అన్ని రకాల ఏర్పాట్లు

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ ప్రతినిధి,ఆగస్టు21,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ పట్టణంలో గణేష్ విగ్రహ ప్రతిష్టాపన, నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.గురువారం ఏఎస్పీ రాజేష్ మీనాతో కలిసి ఆయన పట్టణంలోని బుధవారపేట్ నం.01 గణేష్ మండపం నుండి



ఓల్డ్ బస్టాండ్, బాగులవాడ చౌక్ (ఎంఎల్ఏ క్యాంపు ఆఫీస్), గుల్జార్ మార్కెట్, గాంధీ చౌక్ మార్గంగా బంగల్‌పేట్ చెరువు నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశంలో శానిటేషన్, లైటింగ్, త్రాగునీటి సౌకర్యాలు, భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. పోలీసు, మున్సిపల్, విద్యుత్, ఆరోగ్య విభాగాలు సమన్వయంతో ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉంటాయని, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించి, సహకరించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకల్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పింఛన్ల పెరుగుదలపై సెప్టెంబర్ 9న

# హైదరాబాద్ లో యుద్ధ భేరి సభ

### - పింఛన్లు పెంచుతాడో దిగిపోతాడో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చుకోవాలి

### - ప్రతిపక్ష హెూదానుంచి కేసీఆర్ తప్పుకోవాలి.

### - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ డిమాండ్

**బెల్లంపల్లి, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్:**

వికలాంగుల, వితంతువుల, వృద్ధుల ఫించన్లు పెంచుతామని ప్రజలకు హామీ ఇచ్చి అధికార పగ్గాలు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటికి 20 నెలలు దాటిన ఫించంన్ల పెంపుపై నోరు విప్పకపోవడం అమానుషమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం రోజున ఎమ్మార్పీఎస్ బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ రామగిరి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి



కళావేదికలో నిర్వహించిన ఫించన్ దారుల సన్నాహక సభకు మందకృష్ణ మాదిగ ముఖ్యాథిగా హాజరై ప్రసంగించారు. ఫించన్లు పెంచడం పై మాటతప్పిన రేవంత్ రెడ్డి ని గద్దె దింపేందుకు సెప్టెంబర్ 9న హైదరాబాద్ లో వికలాంగుల, వితంతువుల, ఒంటరి మహిళల, వృద్ధుల తో యుద్ధ భేరి సభను నిర్వహిస్తున్నట్టు మందకృష్ణ చెప్పారు. ఎన్నికలకు ముందు ఫించన్లు పెంచుతామని ఎన్నికల్లో పోటీ చేసిన కేసీఆర్ ను ప్రజలు ఓడగొట్టి ప్రతిపక్షానికి పరిమితం చేశారని అన్నారు. పింఛన్ల పెంపు విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు నోరు విప్పడం లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు పెంచుతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 నెలలుగా ఫించన్లు పెంచకుండా 20 వేల కోట్ల రూపాయల ఫించండ్ల డబ్బును భూమి ఉన్న రైతాంగానికి ఇచ్చి ఫించన్ తో జీవనం సాగించే నిరుపేదలను మోసం చేశారని మంద కృష్ణ ఆరోపించారు.అసెంబ్లీ కి వచ్చి అడుగడు, బయటికి వచ్చి పోరాడడు ఫాంహౌస్ కేసీఆర్ అని నిదుయ్యబట్టారు. సెప్టెంబర్ 9 జరిగే భారీ సభ రేవంత్ పదవి నుంచి తప్పు కుంటాడో ఫించన్లు పెంచుతాడో తేలి పోతుందని విమర్శించారు. ఆదినుంచి ఫించన్ ల పెరుగుదల కోసం పాలకుల పై పోరాడింది ఎమ్మార్పీఎస్ మాత్రమేనని ప్రకటించారు. నేడు కూడా ఫించన్లు పెంచుకునేందుకు హైదరాబాద్ లోని సభ దోహద పడుతుందని ఈ సభకు భారీ సంఖ్యలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తరలిరావాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు 33 జిల్లా ల్లో, అనేక అసెంబ్లీ నియోజకవర్గాల్లో సన్నాహక సభల్లో తాను పాల్గొని ఫించన్ దారులను సన్నద్ధం చేస్తున్నట్లు మందకృష్ణ స్పష్టం చేశారు. ఫించండ్ల పెరుగుదలపై పాలక ప్రతిపక్ష పార్టీలు తమ వైఖరి మార్చుకోవాలని మందకృష్ణ హితవు పలికారు. ఈ సమావేశానికి ఏ డీ ఏ ఎల్తూరి సురేఖ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర నాయకుడు దాసారపు ఎల్లయ్య, జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, పెద్ద సంఖ్యలో వికలాంగులు, ఫించన్ దారులు హాజరయ్యారు.

## తోకముడిచిన వాంకిడి మండల కాంగ్రెస్ నాయకులు

**వాంకిడి ఆగస్టు 21,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు పరువు పోతుందనే భయంతో గందరగోళానికి లోనయ్యారు. ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక తడబడిపోయారు. చివరికి "ఇక్కడ కాకుండా వేరే చోట మాట్లాడుదాం" అంటూ అక్కడి నుంచి వెళ్లిపోవడం జరిగింది.ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగటి సుచిత్ మాట్లాడుతూ "ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, కాంగ్రెస్ నాయకులకు ఇళ్లు ఇచ్చి, అసలు అర్హులైన నిరుపేదలకు ఇవ్వడం లేదు. దీనిపై అధికారులు మరోసారి విచారణ జరిపి అనర్హులను తొలగించి అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేయాలి. లేనిపక్షంలో సోమవారం నుండి వాంకిడి ఎంపీడీవో కార్యాలయం ముందు నిరవధిక నిరాహార దీక్ష చేపడతాము" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు చీదార్ల నరేష్, జిల్లా నాయకులు వనపర్తి సదాశివ్, మండల కార్యదర్శి ఏకబిలో నరేందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మండోకర్ వికాస్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి దుర్గం అక్షయ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ పైశెట్టి వేణు, యువమోర్చా నాయకులు తిరుపతి, చింటూ, కార్తీక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉల్లాస్ యాప్ లో నమోదైన వాలంటీర్లకు శిక్షణ

### - జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్.

**బెల్లంపల్లి, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్:**

నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందులో నమోదు చేయబడిన వాలంటీర్లకు త్వరలో శిక్షణ అందించి చదువు నేర్పే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. గురువారం రోజున జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సెర్ప్ జిల్లా స్థాయి స్త్రీ నిధి సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సాంఘిక సంక్షేమ అధికారి దుర్గాప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒకరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నిరక్షరాస్యులైన వారి వివరాలతో పాటు వాలంటీర్ల వివరాలను ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయడం జరిగిందని, త్వరలో వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి చదువు నేర్పే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఉల్లాస్-నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతోపాటు కీలక జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత అందించడం జరుగుతుందని తెలిపారు. చదువు మధ్యలో మానేసిన వారిని గుర్తించి వారిని టాస్ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్‌లో నమోదు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, స్త్రీనిధి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## సొంత చెల్లెల్ని కిడ్నాప్ చేసిన అక్క

### -భర్త ఫిర్యాదుతో అక్క చెల్లెలు తల్లి పై కిడ్నాప్ కేసు నమోదు -

### ఆరుగురిపై కిడ్నాప్ కేసు నమోదు - టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు

**ఆదిలాబాద్, ఆగస్టు 21సూర్య మేజర్ న్యూస్**

అలుగుంటి శ్రీనివాస్ ఆగస్టు7 తేదీ రాత్రి 7:30 గంటలకు తన భార్య భగత్ మనీషాను, తన అక్క ప్రధాన నిందితురాలు విజయ, తల్లి సునంద, చెల్లెలు ప్రగతి, మరి ఒక ఇద్దరు వ్యక్తులు వచ్చి కిడ్నాప్ చేసి తీసుకువెళ్లారని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన రెండో పట్టణ సీఐ కె నాగరాజు బాధితురాలిని అన్వేషించి కిన్వట్ నందు గుర్తించి తనను తీసుకువచ్చి విచారించగా తనను బలవంతంగా తన కుటుంబ సభ్యులు కిడ్నాప్ చేసి వెళ్లారని చెప్పారన్నారు. తదుపరి మేజర్ అయినటువంటి భగత్ మనిషాను తన భర్త శ్రీనివాస్ కలిసి సంజయ్ నగర్ నందు ఇదివరకే నివసించడంతో, బాధితురాలు ఇష్టపూర్వకంగా భర్తతో వెళ్లిపోయినది.ఈ కారణంతో చెల్లెలికి పెళ్లి అయి అక్కకు కాలేదని అక్క ఇష్టపూర్వకంగా పెళ్లి జరగలేదని కక్ష సాధింపు చర్యలో భాగంగా భార్యాభర్తలను విడగొట్టే ప్రయత్నం చేసింది. తదుపరి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది విచారణకు సైతం సహకరించక, సోషల్ మీడియాలో పోలీసులపై దుష్ప్రచారం చేస్తూ, అసత్య ఆరోపణలను చేసిందని టూ టౌన్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.సోషల్ మీడియా నందు పోలీసులపై దుష్ప్రచారం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లా పోలీసులు మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేస్తున్నదని,కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితురాలైన వ్యక్తి మాటలను,దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మబోరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ వి విష్ణు ప్రకాష్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రాయిగూడలో శివ పురాణ ప్రవచన

### - గ్రామ ఐక్యతకు ప్రతీక


**సిరికొండ ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని రాయిగూడ గ్రామంలో 2 నుంచి 20 తేదీల వరకు ఘనంగా జరిగిన శివ పురాణ ప్రవచన కార్యక్రమం గ్రామంలో సామాజిక ఐక్యతను మెరుగు పరుస్తూ ముగిసింది. కుస్రం భీంరావ్ మహారాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు,యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంచారు. కార్యక్రమం చివరి రోజు బుధవారం భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి,శివ పురాణంలో చెప్పబడిన శాంతి,సౌహార్ద,దయ భావాలను ప్రదర్శించారు.కోరేంగ శంకర్ మహారాజ్ హాజరై మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు కేవలం భక్తిని మాత్రమే కాక, యువతను, మహిళలను మరియు గ్రామస్తులను ఒక వేదికకు కట్టే సామాజిక బలం కూడా కలిగిస్తాయన్నారు. గ్రామ ప్రజలకు ఐక్యత, సాంఘీక బాధ్యతల పాఠాలను జోడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పంద్రం హనుమత్ రావ్, పంద్రం శ్రీకాంత్, సిడం మదన్ రావ్, మాజీ సర్పంచ్ జుగ్నక్ లక్ష్మి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి నిధుల మంజూరు పట్ల హర్షం

**బోథ్,ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్:** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని కౌఠ బి గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి నిధుల మంజూరు పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 40 లక్షల రూపాయలు మంజూరు కాగా మొదటి పేస్ కింద రాష్ట్ర ప్రభుత్వం నుండి 20 లక్షల రూపాయలు విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా గురువారం మల్లికార్జున ఆలయ కమిటీ సభ్యులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ లను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలోనే జిల్లా ఇంచార్జి మంత్రి,దేవాదాయ శాఖ మంత్రి, నియోజకవర్గం ఇంచార్జి ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.



సూర్య www.suryaa.com



## తినుబడారాల స్టాల్స్ ను నిర్వహించడానికి దరఖాస్తులు సేకరణ - శ్రీరాంపూర్ ఏరియా జిఎం శ్రీనివాస్



**శ్రీరాంపూర్, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలో 55వ వార్షిక రక్షణ బహుమతుల ప్రధానోత్సవ వేడుకలు 30 ఆగస్టు 2025 న నిర్వహించడం జరుగుతుంది. ఈ వేడుకలలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సింగరేణి అధికారులు, సింగరేణి వ్యాప్తంగా బహుమతి పొందిన వివిధ గనుల విభాగాల అధికారులు ఉద్యోగులు పాల్గొనడం జరుగుతుంది. ఈ వేడుకలలో తినుబండారాల స్టాల్స్ ను నిర్వహించుకొనుటకు ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తులను తేదీ 25.08.2025 రోజులోగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో అందజేయవలసిందిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ కోరడమైనది.

## సుందిల్ల మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ మాదిగ

**జైపూర్, ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్:**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జైపూర్ మండలం వేలాల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఇటీవల మల్లేష్ తల్లి సుందిల్ల శంకరమ్మ మృతిచెందగా, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, “మల్లేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను, ధైర్యం కోల్పోవద్దు” అని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకుడు పెర్క శ్యామ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జ్ లింగంపల్లి శ్రీనివాస్, సమ్మయ్య, జలంపల్లి శ్రీనివాస్, చిప్పకుర్తి మల్లేష్, చిప్పకుర్తి సతీష్, సరగం తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ బీ జోన్ వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 21, సూర్య మేజర్ న్యూస్**
రామకృష్ణాపూర్ పట్టణంలోని బిజోన్ వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం శ్రీలక్ష్మి గణేష్ మండపం వద్ద వర్తక సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షునిగా ఆడేపు కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండ కుమార్, కోశాధికారి ఎముల దేవేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి గోక శ్రీనివాస్, ప్రచార ప్రతినిధి పరికిపండ్ల రాజు, గౌరవ అధ్యక్షులు పాలకుర్తి గంగాజలం, గౌరవ సలహాదారులు ఆడెపు లక్ష్మణ్, వెంగళదాసు సత్యనారాయణ, బత్తుల శ్రీనివాస్, ఆడెపు తిరుపతి, ఉపాధ్యక్షులు గుండా రమేష్ కేతుపల్లి నారాయణరెడ్డి కొక్కుల సతీష్ గడ్డం శ్రీనివాస్, బండి మల్లేష్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ.. వర్తక సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి తోడ్పడతానని,వర్తక సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో అధికారుల తనిఖీలు

### ...పలు ప్రైవేట్ ఆస్పత్రి యజమానులకు నోటీసుల జారీ

**కాగజ్‌నగర్ టైన్,ఆగస్టు21,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కాగజ్‌నగర్ పట్టణంలోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల యజమానులకు గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నోటీసులు అందజేశారు. పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ర్యాంప్ సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం,ఆస్పత్రుల్లో రోగులకు అందిస్తున్న సేవలకు సంబంధించి ధరల పట్టికలు (ప్రైస్ లిస్ట్) ఏర్పాటు చేయకపోవడం, ఇతర నిబంధనలను పాటికపోవడంపై ఆర్టీఐ యాక్టివిస్ట్ మొహమ్మద్ షెహబాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీతారాం ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని ఆయా ప్రైవేట్ ఆస్పత్రుల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అజీమ్, సూపరిటెండెంట్ ఎండి. షఫీ, డిఎస్ఓ రమేష్ చంద్రతో పాటు ఇతర అధికారులు తనిఖీలు నిర్వహించి పలు విషయాలను గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆయా ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాహకులకు నోటీసులు అందజేశారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ దవాఖాన యజమానుపై చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



## ప్రకృతి ప్రేమికుడు... సమాజ సేవకుడు

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా కడెం పట్టణానికి చెందిన రాజేష్ నాయక్ 2001 సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించారు. ఒకవైపు విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ, మరోవైపు ప్రకృతి సేవా,



మొక్కలు నాటుతున్న రాజేష్ నాయక్

సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ప్రకృతి తన ఆరాధ్య



అడవి జింకను రక్షిస్తున్న రాజేష్ నాయక్

దైవం గా భావించే రాజేష్ నాయక్ ప్రతి సంవత్సరము అడవులలో, బంజర భూములలో కనీసము 100 మొక్కలు తన బాధ్యతగా నాటడం అలవాటు చేసుకున్నారు. ప్రకృతిని ఎక్కువగా ఇష్టపడి ఈయన పాఠశాల సెలవు దినాలలో అడవులను సందర్శిస్తూ ఉంటారు. గతంలో కడెం ప్రాజెక్టు సమీప ప్రాంతంలో కుక్కల దాడిలో గాయపడ్డ అడవి జింకను రక్షించి అటవీ



కరోనా సమయంలో ఆహారం పంపిణీ చేస్తూ..

అధికారులకు అప్పగించినారు. కరోనా సమయంలో ఒక టీంగా ఏర్పడి పేద ప్రజలకు ఆహార ధాన్యాలు, ఆహార పదార్థాలు అందజేసినారు. పాఠశాలలో విద్యార్థులకు, సహచర ఉపాధ్యాయులకు, పాఠశాల బయట తన మిత్రులకు, ఇరుగుపొరుగు వారికి పర్యావరణ పరిరక్షణ బాధ్యత, అడవుల పెంపకం వలన మానవజాతికి కలిగే లాభాలను వివరిస్తూ ఉంటారు. చెట్లను నరక వద్దని, చెట్టు మానవజాతి అభివృద్ధికి తొలి మెట్టు లా పనిచేస్తుందని తండావాసులకు చెబుతూ ఉంటారు.

## మారుతున్న కాలానుగుణంగా ఐటీ విభాగం ఆధునీకరణ -శ్రీరాంపూర్ ఏరియా జిఎం శ్రీనివాస్

**శ్రీరాంపూర్, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో సుమారు లక్ష పదివేల రూపాయలతో ఆధునీకరించిన ఐటీ విభాగమును జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన వసతులను కల్పించడం జరుగుతుందని అందులో



భాగంగా కార్యాలయంలోని విభాగాలను ఆధునీకరించడం జరుగుతుందని తెలియజేశారు. వీటిని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోని చక్కగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ భాజీ సైదా అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఏజిఎం ఫైనాన్స్ బీభత్స, ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, డీజీఎం ఐఈడి పి. రాజన్న, డీజీఎం సివిల్ కె. ఆనంద్ కుమార్, డీజీఎః ఫారెస్ట్ హరి నారాయణ, ఇన్చార్జి డీజిఎం పర్సనల్ ఎ. రాజేశ్వర్, సర్వే అధికారి ఎబి నర్సింగరావు, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, ఇంచార్జ్ ఐటీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు మంచిర్యాల కార్మెల్ విద్యార్థి ఎంపిక

**మంచిర్యాల, 21 ఆగష్టు, సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కార్మెల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కే సాయి దీక్షిత్ పదవ తరగతి అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 18, 19వ తేదీల్లో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-15 ఇయర్స్ వాలీబాల్ పోటీలలో ప్రతిభ చూపించిన మంచిర్యాల కార్మెల్ ఉన్నత పాఠశాలకు చెందిన కే సాయి దీక్షిత్ పదవ తరగతి జాతీయస్థాయి కి ఎంపికయ్యాడు. జాతీయ స్థాయి పోటీలు ఈ నెల



23వ తేదీన మహారాష్ట్రలోని పూణేలో జరగనున్నాయి. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కార్మెల్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సారూప్య మాట్లాడుతూ హైదరాబాదులో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో మా విద్యార్థి సాయి దీక్షిత్ జాతీయస్థాయికి పోటీలకు ఎంపికవ్వడం మా పాఠశాలకు గర్వ కారణమని విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సీమ, సిస్టర్ సోఫీ, ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్, అనిల్, చిరంజీవి, శ్రీలత, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## మత సామరస్యంతో శాంతియుత వాతావరణంలో గణేశోత్సవాన్ని జరుపుకుందాం

### - బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**మందమర్రి, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్**
వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠాపన నుండి మొదలుకొని గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిసేవరకు అన్ని వర్గాల ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయం వ్యవహరించి శాంతియుత వాతావరణంలో చతుర్థి పండుగ వేడుకలను విజయవంతంగా నిర్వహించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి అధ్యక్షతన పోలీస్ స్టేషన్ లో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు వివిధ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతికి, ఐక్యతకు ప్రతీకలని, వాటిని సహోదర భావంతో జరుపుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సీసీ



కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు.గణేష్ నవరాత్రులలో డీజే సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి లేదని ఆయన పునరుద్ఘాటించారు. సోషల్ మీడియా ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు,ఇతరుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతరకర పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాంటివి దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు. అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ పండుగను అన్ని మతాల ప్రజలు అసమానమైన ఉత్సాహంతో భక్తితో జరుపుకోవాలని కోరారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ మత పెద్దలు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఏకగ్రీవంగా



నిర్ణయించారు. ఈ శాంతి కమిటీ సమావేశంలో పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది, వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 22 ఆగష్టు 2025

## వైద్య ఖర్చులకు సిరి ఫౌండేషన్ ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 20, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణపూర్ మల్లికార్జున నగర్ కి చెందిన సంధ్య వేణి నాగమణి కి ఒక్కసారిగా హై బిపి వచ్చి, మెదడులో నరం తెగి రక్తం గడ్డ కట్టడంతో వారు, కరీంనగర్ లోని కెల్విన్ హాస్పిటల్ లో అడ్మిట్ చేసి,ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారు సిరి ఫౌండేషన్ ను సంప్రదించగా వారు దాతల ద్వారా



సేకరించిన 12,150 రూపాయలను సిరి ఫౌండేషన్ సభ్యులు వారి ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిస్సహాయ స్థితిలో ఉండి సహాయం కోసం ఎదురు చూసే, ప్రతి ఒక్కరికి సిరి ఫౌండేషన్ అండగా నిలుస్తుంది అని అన్నారు, నేటి యువత సేవా కార్యక్రమలలో ముందుడాలని నాగమణి చికిత్స కోసం విరాళాలు అంధిచిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిరి ఫౌండేషన్ కార్య వర్గ సభ్యులు ఉప్పు శేఖర్, సంతోష్ కుమార్,స్థానిక నాయకులు అర్నె సతీష్, జీలకర మహేష్, సుధాకర్ పాల్గొన్నారు.

### డీజే లకు అనుమతి లేదు...

## ఏ.ఎస్.పి రాజేష్ మీనా

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్**

గణేష్ ఉత్సవాలలో డీజే లకు పర్మిషన్ లేదని ఏ ఎస్ పి రాజేష్ మీనా తెలిపారు. ఖానాపూర్ పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన శాంతి కమిటీ మీటింగ్లో ఆయన మాట్లాడినారు. రెండు సౌండ్ బాక్స్ లకు మాత్రమే పర్మిషన్ ఉంది అని అన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వివిధ



సమస్యలను శాంతి కమిటీ దృష్టికి తీసుకెళ్లినారు. క్రిందికి వేలాడుతున్న కేబుల్ వైర్లను ఎత్తులో కట్టాలని, రోడ్డుపై ఏర్పడిన గుంతలలో కంకర్ తో కూడిన తెల్ల మట్టిని నింపాలని, కరెంటు కోతలు లేకుండా చూడాలని, శ్రీరామ్ నగర్ లో రోడ్డు ఇరుకుగా ఉందని ఆ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయాలని, గోదావరి వద్ద క్రేన్ ఏర్పాటు చేయాలని వివిధ సమస్యలను శాంతి కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. ఏఈ రాంసింగ్ మాట్లాడుతూ కరెంట్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చూస్తామని అన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు లేవనెత్తిన సమస్యలకు అధికారులు సమాధానం చెప్పినారు.ఈ కార్యక్రమంలో సిఐ అజయ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, ఆత్మ చైర్మన్ తోట సత్యం, తాజా మాజీ చైర్మన్ రాజుర సత్యం, నాయకులు దయానంద్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు సురేష్ తదితరులు ఉన్నారు.

## ఖానాపూర్ ఎంపీడీవోగా రత్నాకర్ రావు

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ఎంపీడీవోగా చిక్యాల రత్నాకర్ రావు



బాధ్యతలు చేపట్టినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు.ఎం.పి.డి.ఓ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనను పలువురు అభినందించారు.

## పనుల జాతరలో ప్రోటోకాల్ పాటించాలి

**కౌటాల 21ఆగస్ట్ సూర్య మేజర్ న్యూస్**

మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు రేపు పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం నిధుల నుండి చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులను ప్రోటోకాల్ పాటిస్తూ ప్రారంభించవలెనని, కొత్త పనుల భూమి పూజ నిర్వహించాలని , ప్రతి గ్రామ పంచాయతీలో ఎక్కువ పనిదినాలు పని చేసిన ఉపాధి హామీ కూలీలను మరియు మంచిగా పని చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిలో ఒకరిని ఎంపిక చేసి సన్మానం చేయాలని సూచించడం జరిగింది. మరియు వనమహోత్సవంలో బాగంగా టార్గెట్ ప్రకారం మొక్కలు నాటడం పూర్తి చేయవలెనని, కార్యదర్శులు పారిశుధ్య కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సమీక్షించడం జరిగింది. ఇట్టి సమావేశంలో మహేందర్ రెడ్డి ఎంపీఓ, పూర్ణిమ ఏపిఓ,కార్యదర్శులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలలో డీజేలు నిషేధం - మహారాష్ట్ర డిజేలు వాడితే కేసులు తప్పవు

### నిబంధనలు అతిక్రమించిన డిజేలు సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు

**నేరడిగొండ ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్**

గణపతి నవరాత్రులను ఆదిలాబాద్ జిల్లా నందు ప్రశాంతవాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేస్తుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులతో కలగకుండా ఉండడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా డీ జే డీలకు అనుమతి లేవని డీజే పూర్తిగా నిషేధిస్తున్నట్లు డి.ఎస్.పి.ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. గణపతి నవరాత్రులలో మండపాల వద్ద ఉపయోగించే సౌండ్ బాక్స్ లకు మైక్ సెట్ లకు డిఎస్పీ కార్యాలయం నుండి అనుమతులు పొందాలని తెలియజేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా నవరాత్రి ఉత్సవాలలో



డీజేలకు లేక అనుమతులు ఉండవని, అలాగే మహారాష్ట్ర నుండి డీజేలను తీసుకువచ్చి అద్దెకిచ్చే యజమానుల పట్ల కఠినంగా వివరించడం జరుగుతుందని, డీజే లను సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని డిఎస్పీ యల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. యువత భక్తిశ్రద్ధలతో భావనతో గణపతి ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. ప్రతి గణపతి మండపానికి పోలీస్ ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అలాగే రిజిస్ట్రేషన్ లో గణపతి ఏర్పాటు నిమజ్జనం తేదీలు, నిమజ్జన దారి, మరియు నిర్వాహక కమిటీ సభ్యులు, వాలంటీర్లు,వాహనం,గణపతి మరియు మండపం ఎత్తు, అటువంటి వివరాలను నమోదు చేసి అనుమతులు పొందాలని సూచించారు. అలాగే పోలీసు వారితో స్వస్తంభాలను కొనసాగిస్తూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అలాగే మహారాష్ట్ర సరిహద్దుతో చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్టు, మహారాష్ట్ర డిజిల్ అధికారంగా తీసుకువచ్చి న వారి డీజే సీట్ చేయబడతాయని తెలియజేశారు. గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు అనవసరంగా డీజే లకు డబ్బులు వృధా చేసుకోకూడదని, సౌండ్ మైకులకు పోలీస్ అనుమతులు తీసుకున్న తర్వాతనే అడ్వాన్సు రూపంలో డబ్బులు చెల్లించాలని యువతకు డిఎస్పి జీవన్ రెడ్డి తెలియజేశారు.

### వినాయక చవితికి ప్రతిమను ఏర్పాటులో

## తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**సోన్, ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్:**

వినాయక చవితి రోజు వినాయకుని ఏర్పాటు చేసే క్రమంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై గోపి, తాసిల్దార్ మల్లేష్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మీటింగ్ హాలులో గురువారం శాంతి



సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వినాయకుని ప్రతిమలను ఏర్పాటు చేసేటప్పుడు, భారీ ఎత్తైన వినాయకులను కాకుండా, మామూలు ఎత్తులో, కరెంటు తీగలకు తగలకుండా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వినాయక చవితినీ, వినాయక నిమజ్జనాలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. శాంతి కమిటీ



సభ్యులు ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా ఉండాలన్నారు. మత విద్వేషాలకు లోను కాకుండా, అలాగే గణేష్ మండపాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ టెక్నికల్ ఏఈ విష్ణు, పోలీస్ సిబ్బంది, శాంతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా నిల్వ ఉంచిన కలప పట్టివేత

## సా మిల్ యజమానిపై కేసు నమోదు

**కాగజ్‌నగర్ , ఆగస్టు 21 సూర్య మెజర్ న్యూస్**

కాగజ్‌నగర్ పట్టణంలోని పెద్దవాగు రోడ్డు సమీపంలో గల ఓ సామిల్లులో అక్రమంగా కలప (నాన్ టీక్) నిల్వ ఉంచారనే సమాచారం మేరకు గురువారం కాగజ్నగర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి (ఎఫ్ఆర్ఓ) అనిల్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ రేంజ్ అధికారి హేమలత ఫారెస్ట్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా అక్రమ కలప లభించినట్లు ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా కలపను సా మిల్లులో తీసుకోవచ్చి నిల్వ ఉంచగా, అందిన సమాచారం మేరకు పట్టుకున్నామని తెలిపారు. తనిఖీల్లో ఎలాంటి అనుమతి పత్రాలు లభించకపోవడంతో సామిల్ యజమాని పై కేసు నమోదు చేసి దాదాపు 55 రూపాయల విలు వగల 7 టన్నుల కలపను స్వాధీనపర్చుకున్నట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు. సా మిల్లు నిర్వాహకులు అన్ని విధాల అనుపతి పత్రాలు వెంట పెట్టుకొని కలపను దిగుమతి చేయాలని సూచించారు. అక్రమంగా కలప ను క్రయ విక్రయాలు జరిపే వారిపై, నిల్వ ఉంచే వారిపై చర్యలు తీసూకూంటామని ఆయన స్పష్టం చేశారు.



## వృద్ధాశ్రమాలు లేని సమాజమే మన ధ్యేయం

### - న్యాయమూర్తి కాసమల సాయి కిరణ్

**లక్షెట్టిపేట, ఆగష్టు21, సూర్య మేజర్ న్యూస్ :**

వృద్ధాశ్రమాలు లేని సమాజమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ఆలోచించి, ఆచరించాలని న్యాయమూర్తి కాసమల సాయి కిరణ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ప్రపంచ సీనియర్ సిటిజన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి హక్కులపై అవగాహన సదస్సు



నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి ఎన్నో వ్యయప్రయాసలు పడి పిల్లలను పెంచి పెద్ద చేస్తే, నేడు సమాజంలో వృద్ధులను ఆశ్రమాలకు అంకితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల మీద ప్రేమతో తల్లిదండ్రులు ఆస్తులన్నీ రాసి ఇవ్వడం ఆ తర్వాత నెల వారి ఖర్చుల కోసం న్యాయస్థానాలను ఆశ్రయించడం సాధారణంగా మారిందన్నారు.పెద్ద మనుషులు పసి పిల్లలతో సమానమని వారికి చట్టం అనేక రకాల హక్కులను రాజ్యాంగంలో కల్పించిందని వివరించారు. ముఖ్యంగా పిల్లలకు తల్లిదండ్రులు ఆస్తులు రాసిచ్చేటప్పుడు కొన్ని షరతులు విధించాలని అప్పుడే గిఫ్ట్ డీడ్, సెల్ డీడ్ లాంటివి పెద్దలకు అనుకూలంగా ఉంటాయాన్నారు. జీవితకాలం పిల్లల కోసం ఎన్నో త్యాగాలు చేసిన తల్లిదండ్రులను అనాథ ఆశ్రమాల్లో వదిలిపెట్టడం చాలా దారుణమైన విషయమన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను బాధ్యతగా పెంచే క్రమంలో ఎన్నో జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పలువురు న్యాయవాదులు సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి రిటైర్ ఎంప్లాయిస్ కు వివరించారు. అనంతరం న్యాయమూర్తి సాయి కిరణ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోమిరెడ్డి సత్తన్న లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అక్కల శ్రీధర్, గుండారపు పద్మ, కారుకూరి సురేందర్,ఏజీపీ వేల్పుల సత్యం, రెడ్డిమల్ల ప్రకాశం, సుమన్ చక్రవర్తి, రిటైర్డ్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ నేరెళ్ల రాజమల్లయ్యతో పాటు పలువురు రిటైర్డ్ ఎంప్లాయిస్, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

### గిరిజన ఉద్యోగుల సమస్యల

## పరిష్కారానికి కృషి మంత్రి సీతక్క హామీ

**జైపూర్, ఆగస్టు 21:సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిలో గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.హైదరాబాద్ ప్రజా భవన్‌లో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు ధారావత్ పంతుల, జనరల్ సెక్రటరీ భుక్యా నాగేశ్వరరావు గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికైన కొత్త కమిటీ సభ్యుల వివరాలను అందజేశారు.గిరిజన ఉద్యోగుల సంఘానికి గౌరవ అధ్యక్షురాలిగా ఉండాలని చేసిన అభ్యర్థనకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఉద్యోగుల ప్రమోషన్లలో జరుగుతున్న అన్యాయాలు, రోస్టర్ రిజిస్టర్ వెరిఫికేషన్‌లో ఉన్న పెండింగ్ అంశాలను కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు.ఈ సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమగ్రంగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.

